## 10

# “దేవుని సంఘము”

*“దేవుని చిత్తమువలన యేసుక్రీస్తు యొక్క అపొస్తలుడుగా నుండుటకు పిలువబడిన పౌలును, సహోదరుడైన సొస్తెనేసును కొరింథులోనున్న దేవుని సంఘమునకు, అనగా క్రీస్తుయేసునందు పరిశుద్ధపరచబడినవారై పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడిన వారికిని, వారికిని మనకును ప్రభువుగా ఉన్న మన ప్రభువైన యేసు క్రీస్తు నామమున ప్రతిస్థలములో ప్రార్థించు వారికందరికిని శుభమని చెప్పి వ్రాయునది” (1 కొరింథీ. 1:1, 2).*

ఇద్దరి మధ్య సరియైన అవగాహన కలగాలంటే ప్రత్యేకింపబడిన సూచనయు, (పదవి) పేరును కావలసి వస్తుంది. కాలారంభమందు వేరు చేసి అతికించగల భాషా ప్రణాళికను దేవుడు నరునికి ప్రసాదించాడు. దేవుడు ఆదాముకు అప్పగించిన మొదటి పనులలో సృజింపబడిన లోకంలోని జంతువులకును, పక్షులకును పేర్లు పెట్టడం ఒకటి: “దేవుడైన యెహోవా ప్రతి భూజంతువును ప్రతి ఆకాశపక్షిని నేలనుండి నిర్మించి, ఆదాము వాటికి ఏ పేరు పెట్టునో చూచుటకు అతని యొద్దకు వాటిని రప్పించెను. జీవముగల ప్రతిదానికి ఆదాము ఏ పేరు పెట్టెనో ఆ పేరు దానికి కలిగెను” (ఆది. 2:19). నరుడు తన భాషా సామర్థ్యాన్ని సృష్టించుకోలేదు; అయితే, సృజింపబడినప్పుడే నరుడు భాషా నైపుణ్యంతో శక్తిని ప్రసాదింపబడినవాడై తన ముందుకు తేబడిన జంతువులకు పేర్లుపెట్ట సామర్థ్యంగలవాడై ఉన్నాడు.

సాధారణమైన నియమానుసారం, మన గుర్తింపులు ఎంత తక్కువ స్పష్టంగా ఉంటాయో, ఒకరితో నొకరికి ఉండే ప్రత్యుత్తరాలు అంత కష్టతరంగా ఉంటాయి. దానికి భిన్నంగా, మన పేర్లలో ఎంత విశ్వసనీయంగా ఉంటామో ఎంత హెచ్చుతగ్గులు లేనివారంగా ఉంటామో, యితరులతో మన ప్రత్యుత్తరాలు అంత విజయవంతంగాను, ప్రభావితంగాను ఉంటాయి.

విభాగించడం ప్రత్యేకించి చెప్పడం అనేవి మన సంభాషణా అంశాలను సూచించడంలో సహాయపడడం మాత్రమే గాక, ఒక వస్తువు, స్థలం లేక చర్చించుచున్న వ్యక్తిని గూర్చిన అవలోకానికి అవి సాధనములుగా పని చేస్తాయి. “ఇతడు యోబు

యొక్క కుమారుడు" అని మనం అనగానే ఆ సూచన తండ్రికిని ఆ బాలునకును మధ్యగల బాంధవ్యాన్ని వివరిస్తుంది. మరియు అది వారిరువురి మధ్యగల అమరికగా వయస్సు వ్యత్యాసాన్ని సూచిస్తుంది. కుమారుడు బాలుడు, యోబైతే మనిషి.

అలాగే, దేవుడు తన చిత్తాన్ని మనకు ఎరుక చేయడానికిగాను ఆయన తన వాక్యమందు వ్యత్యాసాన్ని కనుపరచే అనేక ప్రయోగాలను ఉపయోగించుకున్నాడు. దైవ ప్రేరేపితమైన తన ప్రత్యక్షతలో భాగంగా, వర్ణనతో కూడిన ఆయన పదాలు ఎల్లవేళలా తగినవిగాను, సరియైనవిగాను ఉన్నాయి. అందువలన, ప్రతిదీ జాగ్రత్తయైన పరిశీలనకు లేక ఆలోచనకు తగినదై ఉంటుంది.

ప్రస్తుతపు మన ప్రత్యేకమైన శ్రద్ధ పరిశుద్ధాత్మ సంఘం కొరకు ఏర్పరచుకున్న పదాలే. సంఘము యొక్క స్వభావము దాని భావనను గ్రహించడానికి అవి మార్గములై ఉంటాయి. సంఘము యొక్క శీలాన్ని గూర్చి దేవుని వాక్యమందలి ప్రతి సత్యాన్ని మనం పట్టుకోవాలంటే, దానికి సంబంధించి దేవుడు ఉపయోగించిన ప్రతి రెఫరెన్సును మనం బహు క్షుణ్ణంగా పఠించాలి.

క్రొత్త నిబంధన లేఖకులచే తరచుగా ఉపయోగించబడి ప్రాతినిధ్యాన్ని సూచించే పద ప్రయోగం "దేవుని సంఘము" అనేది. అది ప్రధానమైన స్వభావాన్ని తెలిపేది, అందువలన పరిశుద్ధాత్మచే పన్నెండు సార్లు ఆ ప్రయోగం ఉపయోగింపబడింది – ఎనిమిది సార్లు "దేవుని సంఘము"గాను, మూడు సార్లు "దేవుని సంఘములు"గాను, ఒకసారి "జీవముగల దేవుని సంఘము"గాను[1] కన్పిస్తుంది.

విగ్రహములకు అర్పించినవాటిని క్రైస్తవులు తినుటను గూర్చి చర్చించుచూ, అతడిలా హెచ్చరించాడు: "యూదులకైనను, గ్రీసుదేశస్థులకైనను, దేవుని సంఘమునకైనను అభ్యంతరము కలుగజేయకుడి" (1 కొరింథీ. 10:32). కొరింథీయులు ప్రభురాత్రి భోజనాన్ని దుర్వినియోగం చేస్తున్నదాన్ని గూర్చి అతడింకను యిలా అన్నాడు: "ఇదేమి? అన్నపానములు పుచ్చుకొనుటకు మీకు ఇండ్లులేవా? దేవుని సంఘమును తిరస్కరించి పేదలను సిగ్గుపరచుదురా? మీతో ఏమి చెప్పుదును? దీనినిగూర్చి మిమ్మును మెచ్చుదునా? మెచ్చను" (1 కొరింథీ. 11:22). తాను మార్పు చెందక ముందు జీవించిన జీవితం విషయమై వాపోతూ పౌలు యిలా అన్నాడు: "పూర్వమందు యూదమతస్థుడనై యున్నప్పుడు నేను దేవుని సంఘమును అపరిమితముగా హింసించి నాశనము చేయ" ప్రయత్నించితిని (గలతీ. 1:13). పెద్దలను గూర్చి మాట్లాడుతూ పౌలు యిలా వ్రాశాడు: "ఎవడైనను తన యింటివారిని ఏలనేరక పోయినయెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును?" (1 తిమోతి 3:5).

తన దైవికమైన ప్రత్యక్షతలో ఈ ప్రయోగం నిజంగా ప్రకాశవంతమైనదిగా ఉండాలని పరిశుద్ధాత్మ తలపెట్టాడు. దాని పైపైనగాని, దాని అసలు విషయంలోగాని, "దేవుని సంఘము" అనే పేరు దేవునితో సంఘమునకున్న ప్రధానమైన బాంధవ్యాన్ని సూచిస్తుంది.

## దాని మూలంలోనికి

మొదటిగా, అది సంఘము యొక్క మూలంలోనికి అంతర్ దృష్టినిస్తుంది. సంఘాన్ని ఉనికిలోనికి తెచ్చుటలో, దేవుడు చేయవలసిన పని ఉన్నదనే సత్యాన్ని అది మనకు గుర్తు చేస్తుంది.

లోకారంభానికి ముందుగానే సిలువద్వారా దేవుడు పాపుల రక్షణను ఏర్పరచాడు. ఈ ప్రత్యేకమైన భావంలో, సంఘము దేవుని సంఘమైయుంది. పౌలు యిలా వ్రాశాడు: "అయినను నేను ఆలస్యము చేసినయెడల దేవుని మందిరములో, అనగా జీవముగల దేవుని సంఘములో, జనులేలాగు (నీవేలాగు) ప్రవర్తింపవలెనో అది నీకు తెలియవలెనని యీ సంగతులను నీకు వ్రాయుచున్నాను. ఆ సంఘము సత్యమునకు స్తంభమును ఆధారమునై యున్నది" (1 తిమోతి 3:15).

సృష్టి ఆరంభానికి ముందే, ఆత్మ సంబంధమైన తన గృహమైన సంఘానికి ముఖ్యమైన మూలరాయిగాను – ఏర్పరచబడినదిగాను, ప్రశస్తమైనదిగాను – ఉండునట్లు దేవుడు క్రీస్తు ప్రభువును ఏర్పరచుకొన్నాడు (1 పేతురు 2:6) పేతురు యిలా వ్రాశాడు: "జగత్తు పునాది వేయబడక మునుపే నియమింపబడెను ..." (1 పేతురు 1:20, 21). కాలారంభానికి ముందుగానే తన నామాన్ని మహిమపరచాలని దేవదూతలను ఏర్పరచు కున్నాడట (1 తిమోతి 5:21).

నిత్యత్వమందే మనకు నిరీక్షణను క్రీస్తునందు ప్రసాదించాలనే ఒక మార్గాన్ని ఏర్పరచుకొని, ఆ ఏర్పాటును నెరవేర్చుతానని వాగ్దానం చేశాడు. "ఆ నిత్యజీవమును అబద్ధమాడనేరని దేవుడు అనాదికాలమందే వాగ్దానము చేసెనని" పౌలు తీతుకు వ్రాశాడు (తీతు 1:2). ఈ వచనంలో చివరి పద ప్రయోగం, "అనాది కాలమందే" అని తర్జుమా చేయబడింది. మానవుడు ఎరిగిన అతి ప్రాచీనమైన వాగ్దానమిది. రక్షణ సంకల్పం యొక్క వివరాలు, అంటే – సమాధానపరచు క్రీస్తు యొక్క బలి, ఆ బలిని అంగీకరించే తీరు, దేవుని మనస్సులో – ఆయన తొలి గడ్డిపోచను, తొలి రాతిని, వెలుగు యొక్క తొలి కిరణాన్ని, తొలి మంచు బిందువును సృజింపక మునుపే – తీర్మానించబడింది. "మన క్రియలనుబట్టి కాక తన స్వకీయ సంకల్పమునుబట్టియు, అనాదికాలముననే క్రీస్తు యేసునందు మనకు అనుగ్రహింపబడినదియు, క్రీస్తు యేసను మన రక్షకుని ప్రత్యక్షతవలన బయలుపరచబడినదియునైన తన కృపనుబట్టియు, మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను'' అని పౌలు తెలిపాడు (2 తిమోతి 1:9).

దేవుడు విమోచనను ప్రసాదించడంలో ఉన్న ప్రధాన సత్యమేమంటే – సంఘమును రూపొందించే క్రీస్తు యొక్క సిలువ మరణానికి మానవ విధేయత (అపొ. 20:28; ఎఫెసీ. 5:25) క్రీస్తుయేసు ద్వారా తాను జరిపే నిత్య సంకల్పంలోని భాగంగా సంఘము దేవుని మనస్సులో దాగియున్నదని పౌలు చెప్పినదానిలో ఏ వింతా లేదు: "దేవుడు మన ప్రభువైన క్రీస్తుయేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పున, పరలోకములో ప్రధానులకును అధికారులకును, సంఘముద్వారా తనయొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు

తెలియబడవలెనని ఉద్దేశించాడు" (ఎఫెసీ. 3:8-11).

బైబిలు ప్రాంతాలలో యాత్రికులను సుప్రసిద్ధంగా ఆకర్షించేది యాకోబు బావి. ప్రభువైన యేసు సమరయ మార్గం గుండా వెళ్లుతూ, యాకోబు బావి వద్ద ఆయన ఆగినట్టు యోహాను తెలిపాడు (యోహాను 4:6). పద్దనరామునుండి యాకోబు షెకెమునకు తిరిగి వచ్చినప్పుడు, షెకెమునకు తూర్పు దిక్కున తన మకామ వేసికొని, తాను మకామ వేసికొన్న స్థలాన్ని అతడు కొన్నాడు (ఆది. 33:18, 19). అక్కడ యాకోబు ఒక బావిని త్రవ్వించినట్టు పాత నిబంధనలో ఎక్కడా చెప్పబడకపోయినా, అతడు బావిని త్రవ్వించినట్టు స్థిరముగా నిలిచి, నిరాక్షేపమైన క్రొత్త నిబంధన పరంపరగా మారింది (యోహాను 4:12). అనుదినం వందలకొలది మంది యాత్రికులు ఆ స్థలాన్ని సందర్శించి గడచిన గతాన్ని తలపోయడం మాత్రమే గాకుండ, దేవుని కుమారుడైన యేసు ఆ బావి వద్ద సమరయ స్త్రీతో చేసిన సంభాషణను ధ్యానించుతూ ఉంటారు. ఆ బావి అంచున లేక ఒడ్డున నిలిచి యాత్రికులు యోహాను 4ను చదువగోరతారు. పైగా, వారు గెరీజీము కొండవైపు తేరి చూడగోరతారు. ఆ బావి దాటి మూడువేల అడుగుల ఎత్తున అది నిలిచియుంటుంది. సమరయ స్త్రీ దానిగూర్చి చెప్పిన మాటలను మన రక్షకుడు దానికి యిచ్చిన జవాబును ఆలోచిస్తూ ఉంటారు. ఆమె యిలా అంది: "మా పితరులు ఈ పర్వతమందు ఆరాధించిరి గాని ఆరాధింపవలసిన స్థలము యెరూషలేములో ఉన్నదని మీరు చెప్పుదురని ఆయనతో అనగా" (యోహాను 4:20) "యేసు ఆమెతో ఇట్లనెను - అమ్మా, ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమందు ఈ పర్వతము మీదనైనను యెరూషలేములోనైనను మీరు తండ్రిని ఆరాధింపరు" (యోహాను 4:21).

"యాకోబు బావి" అనే దాని పేరు ఆ బావిని గూర్చి ఏమి చెప్తోంది? దాని పేరు దాని ఆదిని సూచించుతున్నట్టుంది. ఆ బావి ఎలా ఉనికిలోనికి వచ్చిందో, ఆరంభంలో దాన్ని ఎవరు ఉపయోగించుకున్నారో వగైరా సంగతులను అది తెలుపుతుంది. ఇశ్రాయేలీయులకు పితరుడైన యాకోబు, ఎవని పేరు ఇశ్రాయేలుగా మార్చబడిందో, అతడు ఆ బావిని త్రవ్వాడు లేక త్రవ్వించుకున్నాడని ప్రాచీన పరంపరను అది తెలియజేస్తుంది. తాను తన కొరకును, తన కుటుంబం కొరకును తన మందల కొరకును ఆ బావినుండి నీటిని వాడుకున్నట్టు చెప్పబడింది. ఆ విధంగా, శతాబ్దాల తరువాత కూడ, గొప్ప పితరుడైన యాకోబు జీవితానికి మౌన సాక్షిగా ఆ బావి యింకను నిలిచే ఉంది.

సంఘము దేవుని సంఘం. అది దేవుని జ్ఞాన బలము యొక్క సృష్టియై ఉన్నది. మానవ తలంపు లేక నమూనా యొక్క కల్పనా శక్తి కాదు. దోష రహితమైన ఖచ్చితంగా పరిశుద్ధాత్మ "దేవుని సంఘము" అని ఉపయోగించాడు. దీని విషయమై మనం నిశ్చయత కలిగియుండవచ్చు. క్రొత్త నిబంధన పాఠకులు దీనిని సంపూర్ణంగా గ్రహించాలని ఆయన ఉద్దేశించాడు. అది విషయ ప్రాముఖ్యత లేని పద ప్రయోగం కాదు; అది ఖాళీని పూరించేది కాదు; అది సంఘమును గూర్చిన సత్యం. సంఘం వెనుక దేవుడున్నాడు, అందులోను ఆయన ఉన్నాడు. దేవుడు లోకంలో ఏమి జరిగిస్తున్నాడో దానిలో ఎవడైనను భాగమై ఉండగోరితే, అతని విశ్వాసము విధేయతద్వారా దైవికమైన ఆయన సంఘంలో అతడు చేర్చబడాలని కోరుకుంటాడు.

## దాని యాజమాన్యంలోనికి

రెండవదిగా, "దేవుని సంఘము" అనే పేరు సంఘ యాజమాన్యంలోనికి అంతర్ దర్శనమిస్తుంది. అది దాని సొంతగానిని సూచిస్తుంది – సంఘం దేవునికి చెందుతోంది.

ఎఫెసీ పెద్దలకు పౌలు యిలా ఆదేశమిచ్చాడు: "దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తుమందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి" (అపో. 20:28). (ప్రభువైన యేసు దేవుడన్నది నిస్సందేహం, అయితే ఆయన తండ్రియైన దేవుడు కాదన్నది సత్యం.) వారు "దేవుని సంఘమై"యున్నట్టు కొరింథీయులకును పౌలు తెలియజేశాడు. "దేవుని సంఘమునకు అనగా క్రీస్తుయేసునందు పరిశుద్ధ పరచబడినవారై పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడినవారు" (1 కొరింథీ. 1:2). అవును, సంఘము దేవుని సంఘమే.

ఏదియెలాగున్నా, "ఈ బండమీద **నా సంఘమును** కట్టుదును, పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవని" ప్రభువైన యేసు చెప్పాడు (మత్తయి 16:18; ఒత్తి పలికింది నాది). సంఘం నిజంగానే క్రీస్తుకు సొంతం, ఎందుకంటె ఆయన తన స్వరక్తమిచ్చి దానిని కొన్నాడు (అపో. 20:28). అందువలన, సంఘం క్రీస్తు సంఘమని కూడా పౌలు సూచించాడు (రోమా 16:16).

గనుక, "దేవుని సంఘము" అనే పద ప్రయోగంలో దేవుడు, క్రీస్తు అనేవారి మధ్య సహ యాజమాన్య విధానమున్నట్టు సూచన చేయబడింది. "నేనును తండ్రియును ఏకమైయున్నామని" ప్రభువైన యేసు తెలిపాడు (యోహాను 10:30); "మరియు ఆయన – తండ్రిచేత వానికి కృప అనుగ్రహింపబడకుంటే ఎవడును నా యొద్దకు రాలేడని యీ హేతువునుబట్టి మీతో చెప్పితిననెను" (యోహాను 6:65); మరియు, "నేను నా తండ్రియందును, మీరు నాయందును, నేను మీయందును ఉన్నామని ఆ దినమున మీరెరుగుదురు" (యోహాను 14:20). పరమందున్న తండ్రి లోక రక్షణను సంకల్పించాడు; దేవుని కుమారుడైన క్రీస్తు ఆ సంకల్పాన్ని అమలుపరచడానికి భూమిమీదికి వచ్చాడు. గనుక ఒక భావంలో సంఘము "దేవుని సంఘము"; మరో భావంలో, సంఘము క్రీస్తు సంఘము. సంఘాన్ని గూర్చిన సంపూర్ణ సత్యాన్ని గ్రహించడానికి రెండు వాస్తవాలు అవసరమే.

"దేవుని సంఘము" అనే పద ప్రయోగంలో బయలుపరచబడిన సొంతగాని తనం అనే వాస్తవం, పాత నిబంధనలోని ఆదికాండం 32:24–32 పరిచితమైన సంభవంచే ఉదహరింపబడుతుంది. "యాకోబు" అంటే "స్థాన భ్రష్టునిగా" చేయువాడు అని అర్థం. తన జీవితంలోని సగ భాగం అతడు సార్థక నామధేయుడే. పాత నిబంధనలో తొలిగా ప్రత్యక్షుడైన యాకోబు, "నేను యిప్పుడు ఏమైయున్నానో దాన్నిబట్టి తీర్పు తీర్చవద్దు, దేవుడు నాయందు తన పనిని యింకా ముగించలేదు" అతని జీవితం మీద గురుతు వేయవచ్చు. దేవుడు యాకోబు పేరును "ఇశ్రాయేలుగా" మార్చాడు, అతని జీవితపు మార్పుకు తగినట్టుగా ఆ పేరుంది.

తన రూపాంతరానికి దోహదం చేసిన ఒక సంభవం యొబ్బేకు వద్ద అతడు

దేవుని దూతతో పెనుగులాడినదై ఉంది. యాకోబు ఏకాంతంగా ఉన్నప్పుడు, ఒక నరుడు అతనికి ప్రత్యక్షమై అతనితో పెనుగులాడనారంభించాడు. అతడు కేవలం మానవ మాత్రుడని తలంచి, గట్టిగా అతనితో పెనుగులాడ తీర్మానించుకున్నాడు. తెల్లవారుతుండగా, గుర్తు తెలియని ఆ మనిషి యాకోబు యొక్క తొడగూటిని తాకగా అది వసలి పోయింది. "తెల్లవారుచున్నది గనుక నన్ను పోనిమ్మని" తెలియబడని వ్యక్తి అనగా, తాను పోరాడుతున్న ఆ వ్యక్తి దైవికమైన వ్యక్తియని గుర్తించే కాబోలు, "నీవు నన్ను దీవించితేనే గాని నిన్ను పోనియ్యననెను." అప్పుడు దేవుని దూత, "నీ పేరేమని యడుగగా' ' అతడు యాకోబు అని చెప్పెను. "నీవు దేవునితోను మనుష్యులతోను పోరాడి గెలిచితివి గనుక ఇకమీదట నీ పేరు ఇశ్రాయేలే గాని యాకోబు అనబడదని చెప్పెను" (ఆది. 32:27, 28).

---

**దేవుడు సంఘమునకు తండ్రి, నిర్వాహకుడు**
**సజీవమైన శక్తి, కాపాడువాడు**
**ఆదరించువాడు, ఏలికయునై ఉన్నాడని చెప్పవచ్చు.**

---

యాకోబును దీవించిన పిమ్మట, పరలోకపు సందర్శకుడు మరువరాని రాత్రియందు అదృశ్యుడయ్యాడు. ఆ సంభవం యొక్క ప్రాముఖ్యత యాకోబుకు విదితమైన తరువాత, అతడు ఆ చోటికి పెనూయేలు అని పేరు పెట్టాడు. పెనూయేలంటే "దేవుని ముఖము" అని అర్థం. ఆ చోటికి అతడు ఆ పేరును ఎన్నుకున్నాడు. ఎందుకంటే, "నేను ముఖాముఖిగా దేవుని చూచితిని అయినను నా ప్రాణము దక్కినదని" అతడనుకున్నాడు (ఆది. 32:30).

అలాటి దర్శనమే ప్రతి క్రైస్తవునికి రావాలి. సంఘము దేవుని సంఘం; అది ఆయనకు చెందింది. మనం సంఘంలో ప్రవేశించినప్పుడు, దేవునికి సొంతమై ఆయనచేత వశపరచుకొన్న స్థలంలో మనమున్నాం. సంఘంలో, అలంకార రూపంగా, మనం దేవునితో ముఖాముఖిగా ఉన్నాం.

క్రీస్తు సంఘంగా, దేవుడు ఎక్కడున్నాడో మనం అక్కడే ఉన్నాం. దేవుడు మనయందు నివసించుతూ ఆయనచే నడిపింపబడతాం. దేవుని యాజమాన్యపు ముద్ర సంఘంపై ఉంది. ఆయన సంతకం చెరిపివేసి, మానవ అధికారపు ముద్ర దానిమీద వేయబడితే, చెప్ప శక్యం కానంత గొప్ప విపత్తు సంభవించుతోంది – ఆత్మ నివసించే దేవుని సంఘంగా అది ఉండకుండపోతుంది, జీవంలేని మానవుని సంఘంగా అది మారిపోతుంది.

## దాని ముందుకు సాగే జీవితంలోనికి

మూడవది, సంఘం యొక్క ముందుకు సాగే ఉనికిలోనికి "దేవుని సంఘం" మనకు అంతర్ దృష్టిని యిస్తుంది. దేవుడు తన సంఘాన్ని శక్తివంతంగా చేస్తాడు. సంఘం ఆయన సృష్టియు ఆయన సొంతదైయున్న కారణాన, దాని జీవితానికి దేవుడు బాధ్యత వహిస్తాడు.

దేవుని సంఘమునకు తాను చేసే వందన వచనంలో, దేవుడు కృపా సమాధానాలకు మూలమైయున్నట్టు పౌలు చిత్రించాడు. “మన తండ్రియైన దేవునినుండియు, ప్రభువైన యేసుక్రీస్తునుండియు కృపాసమాధానములు మీకు కలుగును గాక” (1 కొరింథీ. 1:3). క్రైస్తవులు, “మన ప్రభువైన యేసు క్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు పిలువబడినట్టు” అతడు తెలియజేశాడు (1 కొరింథీ. 1:9). మనం క్రీస్తులోనికి తేబడగా, దేవుడు మనలను తన కుమారులుగా స్వీకరిస్తాడు (ఎఫెసీ. 1:5). దానికి ఫలితంగా, క్రొత్త నిబంధనలో సంఘము దేవుని కుటుంబమని పిలువబడింది (1 తిమోతి 3:15). అలాగే, దేవునితో క్రైస్తవుడు అనుదినం నడవడంలో, “దేవుని జీవమందు” అతడు పాలుపొందుతాడు. అన్యజనులు తమ అంధకారమైన మనస్సుచేతను హృదయ కాఠిన్యము చేతను “దేవునివలన కలుగు జీవంనుండి” వేరుచేయబడ్డారని పౌలు ఎఫెసీయులకు తెలియజేశాడు (ఎఫెసీ. 4:18). దేవుడు సంఘానికి తండ్రి, నిర్వాహకుడు, సజీవమైన శక్తి, కాపాడువాడు, ఆదరించువాడు, ఏలికయునై ఉన్నాడని చెప్పవచ్చు.

కొన్ని సంవత్సరాలకు ముందు మా యింటికి సమీపంగా ఉన్న పట్టణంలో ఒక వారం పాటు నేను ప్రసంగిస్తున్నాను. అక్కడ సంఘంలోని కొందరు సభ్యులను నేను దర్శించినప్పుడు, తన పనికి సంబంధించిన అనుభవాన్ని గూర్చి ఒక వ్యక్తి నాతో తెలిపాడు.

సర్విస్ స్టేషన్‌కు తాను మేనేజరుగా ఉండేవాడట. సర్వీస్ స్టేషన్ ఆదివారం కూడా తెరిచియుంచమని ఆ స్టేషన్ సొంతగాడు ఒకసారి అతనికి చెప్పాడట. “వారంలో నీ కొరకు ఆరు దినాలు పని చేస్తాను, నా శ్రేష్ఠమైన సేవలను అందిస్తాను. అయితే ఆదివారం నేను నీ కొరకు పని చేయను. ఆదివారం ఉదయ, సాయంత్రాలు నేను ఆరాధనా కార్యక్రమంలో పాల్గొనాలి. ఆ తీర్మానంలో నేను వెనుకకు వెళ్లేది లేదని” అతను తన యజమానికి తేల్చి చెప్పాడట. అలాటప్పుడు “నేను క్రొత్త మేనేజరును తెచ్చుకోవలసి వస్తుంది. అయినా నా నిర్ణయాన్ని రెండు రోజుల్లో చెప్పుతానని ఆ యజమానుడు (ఓనర్) అన్నాడట.”

తన ఉద్యోగాన్ని పోగొట్టుకుంటే ఏమి చేయాలో క్రీస్తునందున్న ఆ సహోదరునికి తెలియదు. అది పెద్ద జీతం వచ్చే ఉద్యోగం కూడా కాదు. అయితే తన కుటుంబానికి ఆదాయం వచ్చే మార్గం అదే. తనకు తెలిసిందంతా దేవునికి ఏది మేలని తోస్తుందో అది చేయమని ప్రార్థించడమే. రెండు రోజుల తరువాత అతని యజమాని తిరిగి వచ్చి, “ఆదివారం కూడా ఈ సర్వీస్ స్టేషన్ను తెరచియుంచుతాను; అయితే నీవు అలాగే చేస్తానంటే నేను నిన్ను నా మేనేజరుగా ఏ మాత్రము ఉంచుకోలేను. నాకున్న పనివారందరిలో నీవు చాలా శ్రేష్ఠమైనవాడవు. అయితే నేను నిన్ను మేనేజరుగా ఉంచుకొనడానికి ఆదివారం సర్వీస్ స్టేషన్ తెరచియుంచాలనే నిర్ణయాన్ని నేనే రద్దు చేసుకుంటానని అన్నాడట.” “నా యజమానినుండి యింత ప్రోత్సాహకరమైన వర్తమానాన్ని అందుకున్న తరువాత, నేను నా హృదయంలో మత్తయి 6:33ను కోట్ చేసికొన్నానని ఆ సహోదరుడు నాతో అన్నాడు: ‘దేవుని రాజ్యమును ఆయన నీతిని మొదట వెదకుడి అప్పుడవన్ని మీకనుగ్రహింపబడును.’ ”

దినాచరణలో, “దేవుని సంఘము” అనే మాటల్లో యిమిడియున్న ఘనమైన సత్యాన్ని

విశ్వాసియైన ఆ వ్యక్తి గుర్తించగలిగాడు. దేవుడు తన వారి విషయమై శ్రద్ధ తీసికొంటాడు. ఆయన కాపాడతాడు, దీవిస్తాడు, ప్రేమిస్తాడు, సంఘమనే తన కుటుంబాన్ని ఆయన భద్రపరచుతాడు.

సంఘము దైవికమైనది. అది తన స్వభావాన్ని బట్టియే దేవుని మహిమపరచడానికి ఉద్దేశింపబడింది. అది దేవుని ప్రేమ కనికరములచేత నిలుపబడుతుంది. అది దేవుని సర్వ శక్తిగల హస్తంచే భద్రపరచబడింది. సర్వశక్తిగల దేవుని చేతితో అది కాపాడ బడుతుంది. ఆత్మ సంబంధమైన దాని అనుదిన ఉనికికిని దాని నిత్య భవిష్యత్తుకును అది దేవుని మీద ఆధారపడుతుంది.

## ముగింపు

క్రొత్త నిబంధన సంఘముతో దేవునికి ఒక ప్రత్యేకమైన బాంధవ్యం ఉన్నట్టు స్పష్టమౌతుంది. కాలారంభానికి ముందే దాని రాకను ఆయన సంకల్పించాడు. ఆయన దాని సొంతగాడైయున్నాడు, దానికి ఊపిరి పోయువాడైయున్నాడు. ఆయన సంఘానికి ప్రేమ, నాయకత్వము, జీవమునిచ్చువాడై ఉన్నాడు. ఆయన కృపామహిమల శోభను సంఘము ప్రకాశింపజేయునదైయుంది. వాక్యపు నడిపింపు ద్వారా, ఆయన సంఘము యొక్క సభ్యులు దేవ స్వభావంలో పాలివారుగా చేయబడతారు (2 పేతురు 1:3). సంఘము ఆయన కుటుంబం. నిత్య కాళ్యాణంవలె, ఆయన సంకల్పం యొక్క ప్రస్తుతానికి భవిష్యత్తుకు అది ముడివేయబడింది.

ఒక విధంగా, దేవుని సంఘానికి వెలుపలనున్నవాడు, దేవునికి వెలుపటను, దూరంగాను ఉన్నవాడే. తన బలమైన హస్తంచేత, తన సింహాసనం వద్ద నిత్య నివాసానికి అది చేర్చబడేవరకు ప్రతి విధమైన హానినుండి ఆయన దానిని కాపాడతాడు. దైవికమైన తన కరుణా హస్తముచేత, సంఘానికి కావలసినది ప్రేమతో ప్రసాదిస్తాడు. తాను కోరినది సంఘం జరిగించడానికిని, ఆయన ఎంత కాలం కోరితే అది అంత కాలం జరిగించ డానికిని ఆయన దానికి కావలసిన యావత్తును దయచేస్తాడు.

1 సమూ. 17లోని దావీదువలె, దేవుని బలముతో సంఘము తన భవిష్యత్ శత్రువులను ఎదుర్కొంటుంది. ఇశ్రాయేలు ఫిలిష్తీయుల ప్రతినిధులు యుద్ధంలో చిక్కుకున్నారు. ప్రతి సైన్యమును దాని శ్రేష్ఠమైన మనిషిని పంపాలి, వారిలో ఒకడు మరియొకనితో తలపడినట్లయితే, జయించినవాని దేశం బహుమానాన్ని అందు కుంటుంది. ఫిలిష్తీయుల మనిషి తొమ్మిది అడుగుల ఆరు అంగుళాల ఎత్తులో నిలిచాడు. ఇశ్రాయేలీయులు పంపగల ఎవనికంటెను ఎత్తయినవాడై తిరస్కారంతో నిలిచియున్నాడు. తన భయాన్ని అణచుకొంటున్న ఇశ్రాయేలుకు ఏమి చేయాలో ఎటూ తోచక నిలిచియుంది. జీవితం యొక్క గొప్ప సమరపు సందులలో (గుంటలలో) దేవుని ప్రజలు దేవుని శక్తి ఎలా వినియోగిస్తారో ఇశ్రాయేలుకు కనుపరచడానికి దావీదు కొరకు అవకాశం వేచియుంది.

గొల్యాతును దేవుని యొక్క మహా శక్తితో ఎదుర్కొన తానుగా కోరి వెళ్లడానికి

దావీదు ఇశ్రాయేలు శిబిరంలో ప్రత్యక్షమయ్యాడు. అతడు దేవుని మనిషి, ఆ సంగతి అతనికి తెలుసు. దేవుని సహవాసంలో అతడు నడిచాడు, దేవుని వాగ్దానంలో అతడు పాల్గొన్నాడు. దేవుడు తన సైన్యానికి అధినేతయనే సంగతిని అతడు విశ్వసించాడు. ఆయన బలం ధరించినవారై దేవుని సైనికులు యుద్ధానికి వెళ్లినట్టు అతడు నమ్మాడు. దావీదు గొల్యాతు చేరువకు వెళ్లినప్పుడు, సజీవుడగు దేవునియందలి స్థిర విశ్వాసంతో, దూషణతో కూడిన అవమానాన్ని అతడు సహించాడు. "–నీవు కత్తియు ఈటెయు బల్లెమును ధరించుకొని నా మీదికి వచ్చుచున్నావు అయితే నీవు తిరస్కరించిన ఇశ్రాయేలీయుల సైన్యములకధిపతియగు యెహోవా పేరట నేను నీ మీదికి వచ్చు చున్నాను" అని అతడన్నాడు (1 సమూ. 17:45). ఆ దినమున యెహోవా దావీదుతో ఉన్నాడు. యెహోవా యొక్క బలమైన హస్తముచేతను, దావీదు యొక్క వడిసెలచేతను గొల్యాతు మృతినొందాడు!

ఇశ్రాయేలుకును దావీదుకును దేవుడు ఏమైయున్నాడో, సంఘానికి కూడా ఆయన అదే అయ్యున్నాడు! సంఘము దేవుని సంఘం. ఆయన సామర్థ్యముతోను, ఘనతతోను, జ్ఞానముతోను, జీవంతోను అది సన్నాహపరచబడింది.

ఒకడు క్రొత్త నిబంధన సంఘంలోనికి వచ్చినప్పుడు, దేవుని యొక్క దైవికమైన జీవపు పరిధిలో అతడు అడుగుపెడతాడు. క్రైస్తవులు క్రీస్తునకు చెందినవారై ఉండడం మాత్రమేగాక, క్రీస్తు ద్వారా వారు దేవునికిని చెందినవారైయుంటారు. దేవునిలో వారు ఓడింపబడని, ప్రతిఘటింపబడని, సాటిలేని జీవముగల దేవుని సంఘమైయుంటారు!

## పఠనము మరియు చర్చకొరకైన ప్రశ్నలు

1. ఏ వస్తువుకైనా, స్థలానికైనా, లేక వ్యక్తికైనా నీవు పేరుపెట్టలేని సంభాషణను జత కూర్చుము.
2. దేవుడు నరునికి భాషను ప్రసాదించినదెప్పుడు?
3. పేరుపెట్ట సామర్థ్యం కలిగియుండడం అమోఘమైన ప్రత్యుత్తరాలకు దోహదమౌతుందా?
4. "దేవుని సంఘము" అని క్రొత్త నిబంధనలో ఎన్నిమార్లు ఉపయోగింపబడింది?
5. దేవుడు సంఘాన్ని ఎప్పుడు సంకల్పించాడు?
6. దేవుడు సంఘానికి యజమానుడనేది ఏ భావంలో?
7. క్రీస్తు కూడా సంఘానికి సొంతగాడేనా? నీ జవాబును వివరించు.
8. సంఘాన్ని మార్చే హక్కు ఎవనికైనా ఉందా?
9. సంఘంలోని జీవానికి దేవుడు శక్తిని ఎలా ప్రసాదిస్తాడు?
10. గొల్యాతును లయపరచడానికి దావీదు ఏ శక్తిని వినియోగించాడు?
11. సంఘం వెలుపటివారికి లేని శక్తికి సంఘమైయున్న జనులకు ప్రవేశముందా?

సూచనలు

[1]అపొ. 20:28; 1 కొరింథీ. 1:2; 10:32; 11:22; 15:19; 2 కొరింథీ. 1:1; గలతీ. 1:13; 1 తిమోతి 3:5. “దేవుని సంఘములు” అని క్రొత్త నిబంధనలో ముమ్మారు కన్పిస్తుంది: 1 కొరింథీ. 11:16; 1 థెస్స. 2:14; 2 థెస్స. 1:4. “జీవముగల దేవుని సంఘము” అని ఒక సారి కన్పిస్తుంది 1 తిమోతి 3:15.